మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
మంగళవారం | 10 | అక్టోబర్ | 2023 | పేజీలు : 6



## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి


4 లో

# కరీంనగర్‌లో బిఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ



## గులాబీ పార్టీని వీడిన జడ్పిటిసి సభ్యురాలు పురుమళ్ల లలిత

కొత్తపల్లి, అక్టోబర్ 9 (మనం న్యూస్): కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. కరీంనగర్ రూరల్ జడ్పిటిసి సభ్యురాలు పురుమళ్ల లలితా శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీని వీడుతు న్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉండగా సదరు జడ్పిటీసి సభ్యురాలి భర్త బొమ్మకల్ సర్పం చ్ శ్రీనివాస్ ఇటీవలే ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి, కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే ఎన్నికల బరిలో నిలిచేందుకు యత్నాలు సాగి స్తున్నారు. ఆయన పార్టీని వీడినప్పటికీ లలిత ఇంతకాలం బిఆర్ఎస్‌లోనే కొనసాగుతూ వస్తున్నారు. శ్రీనివాస్‌కు కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ సంకేతాలు వెలువడిన కారణంగానే ఆమె బిఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్లు వారి వర్గీయులు పేర్కొ న్నారు. ఈ మేరకు సోమవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి.రా మకృష్ణారావు అందుబాటులో లేకపోవడంతో ఆయన పిఎకు లలిత తన రాజీనామా పత్రాన్ని అందించారు. తన భర్త, తన కుటుంబం కష్టాల్లో ఉన్న సమయంలో తమకు ఎలాంటి సహాయం చేయకుండా, తమను మరింత అపఖ్యాతి పాలు చేసేలా వ్యవహరించిన బిఆర్ఎస్ ముఖ్యనేతల వైఖరి కారణంగానే రాజీనామా చేస్తున్నట్లు తమ అనుచరుల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. బొమ్మకల్ గ్రామంలో 2001 ఇప్పటి వరకు ఉప సర్పంచ్, సర్పంచ్‌గా శ్రీనివాస్, ఆయన సతీమణి లలితలు వ్యవహరించారు. ప్రస్తుతం బొమ్మకల్ సర్పంచ్‌గా శ్రీనివాస్, కరీంనగర్ రూరల్ జడ్పిటీసి సభ్యురాలిగా లలితలు కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరు బిఆర్ఎస్‌ను వీడడం కరీంనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఓట్ల శాతంపై ప్రభావం చూపించ నుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీనివాస్‌కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం ఖరారైన పక్షంలో నియోజకవర్గంలో గెలుపోటములపై ప్రభావం చూపనుందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

## గ్రామాల అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్

### - భారీగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

### - జడ్పీటీసీ శారద,సర్పంచ్ ప్రతిమ




రామగిరి,అక్టోబర్ 09,మనం న్యూస్ : గ్రామాల అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ – భారీగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు – జడ్పీటీసీ శారధ,సర్పంచ్ ప్రతిమరామగిరి, తెలంగాణలో గ్రామాల అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ అని రామగిరి జడ్పీటీసీ మ్యాదరవేన శారదా కుమార్ అన్నారు. రామగిరి మండలం రత్నపూర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో రూ.6.81 కోట్ల విలువ చేసే భారీ అభివృద్ధి పనులకు సోమవారం శిలా ఫలకాలు వేయడం,శంకుస్థాపనలు చేయడం జరిగింది. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో ఈ పనులకు శిలా ఫలకాలు వేసామని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. వైస్ ఎంపీపీ కాపరబోయిన శ్రీదేవి భాస్కర్, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డిలు కలిసి పలు అభివృద్ధి పనులలో పాల్గొన్నారు. రత్నాపూర్ నుండి రామగిరి ఖిల్లా వరకు తారు మిగతా 2లో..

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

అతి త్వరలో
కరీంనగర్ ఎడిషన్ కేంద్రంగా వెలువడనున్న

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్ & ఎడ్యూకేషన్, సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి, టౌన్, రూరల్, రామడుగు
పెద్దపల్లి : పెద్దపల్లి ఆర్.సి, టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్
రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల టౌన్, తంగళ్ళపల్లి, వేములవాడ (ఆర్.సి), రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, బోయినిపల్లి.
జగిత్యాల : జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల, ఎండపల్లి
నిజామాబాద్ : నిజామాబాద్ క్రైం, టౌన్, రూరల్, బాల్కొండ, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, నవీపేట్, వేల్పూర్, ఆర్మూర్ టౌన్, రూరల్, మాక్లూర్, నందీపేట్.
ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్‌తో పాటు మండల విలేఖరులు కావలెను.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
కె. తిరుపతి రెడ్డి, మేనేజర్, బ్యూరో ఇంచార్జి
సెల్ : 83339 98076
- Friends Digitals, KNR - 7989030554

# సెక్యూరిటీ సిబ్బంది పై దాడులు పునరావృతం కాకుండా చూడాలి

రామగిరి,అక్టోబర్ 09,మనం న్యూస్ : ఇటీవల జీఎం కార్యాలయం వద్ద విధులు నిర్వర్తిస్తున్న సెక్యూరిటీ గార్డు ఇరుగురాల నాగయ్యపై లద్నాపూర్ భూనిర్వాసితులు దాడి చేయడాన్ని ఖండిస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జీ-3 డివిజన్లో సిబ్బందిపై వరుస దాడుల క్రమంలో జీఎం కి వినతిపత్రం ఇస్తూ సిబ్బంది సమస్యలను వివరించడం జరిగింది. సంస్థ ఆస్తులు పరిరక్షించడంలో ముందు వరుసలో ఉండే సిబ్బందిపై ఇలాంటి దాడులు జరగడం వలన వారి మనో ధైర్యాన్ని దెమ్మతీనె అవకాశం ఉంది కనుక ఇది సంస్థకు తీవ్రనష్టం జరుగుతుంది. కనుక ఇలాంటివి మళ్లీ జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని జీఎం కి కోరడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య మాట్లాడుతూ భూసేకరణలో సెక్యూరిటీ సిబ్బంది ముందు వరసలో ఉండి పనిచేయడం వలన భూనిర్వాసితులు వారిని శత్రువులుగా భావించి సెక్యూరిటీ సిబ్బందిపై ఈ విధంగా దాడి చేయడం సరైన చర్య కాదు ఎందుకంటే విధినిర్వహణలో భాగంగానే అక్కడ ముందు వరుసలో ఉండి విధులు నిర్వహించడం జరుగుతుంది. ఏదైనా ఉంటే సంస్థపరంగా వారి యొక్క సమస్యలను పరిష్కరించుకొని తగులబ్ది పొందాలి కానీ ఇలాంటివి చర్యలు సరైనవికావు అని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ జీఎం కమిటీ సభ్యులు ఈసంపల్లి రమేష్,పిట్ సెక్రటరీ బైరం



సదానందం,శివశంకర్,డి.తిరుపతి,పల్కాపాటి రామయ్యా,బొడ్డు సమ్మయ్య, కుమారస్వామి,రాజేందర్,మోరే బాలరాజు,పాల్లపు రవి,తదితరులు
ఓ.లక్ష్మణ్‌రావు,మార్లెళ్లి రవి,ఒలపు గణపతి,మాదరవేన రమేష్,ఈ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్

మొదటి పేజీ తరువాయి..

రోడ్డు నిర్మాణం రూ.66 లక్షలతో ఎంఆర్ఎర్ గ్రాంట్ కింద పనులు పూర్తి అయ్యాయి. అదేవిధంగా మన ఊరు- మన బడి కింద ప్రభుత్వ పాఠశాలలో రూ.7.81 లక్షలతో,పాఠశాల అదనపు గతి రూ.10 లక్షలు జెడ్పి నిధులతో,రూ.15 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం,రూ.1.80 లక్షలతో పాఠశాల ఆవరణలో పల్లె క్రీడా ప్రాంగణం పనులకు శిలా ఫలాకాలు వేయడం జరిగింది. అదేవిధంగా రాంనగర్‌లో స్టేడియం పక్క నుండి బేజ్జాలా ఓదెలు ఇంటి వరకు,కొండవేన స్వరూప ఇంటి వద్ద నుండి సిలివేరి వెంకటేష్,నగేష్ ఇంటి వరకు,బొడ్రాయి నుండి పోషమ్మ వరకు సిమెంట్ రోడ్ల నిర్మాణం,స్టేడియం గోడను ఆనుకుని డ్రైనేజ్ నిర్మాణం పనులు పూర్తి చేయడం జరిగింది.దీనికి గాను రూ.32.56 లక్షలు కేటాయించడం జరిగింది. అదే విధంగా రత్నాపూర్‌లోని కొప్పుల రవీందర్‌రావు ఇంటి వద్ద నుండి అంకులూ ఇంటి వరకు,బేజ్జలా వాడలో సీసీ రోడ్ల నిర్మాణం రూ.7 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యింది. ఆర్ అండ్ బి రోడ్డు నుండి డా.వెంకటేష్ ఇంటి వరకు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎస్ ఆర్ ఎస్ పి కాలువ వరకు సీసీ రోడ్ల నిర్మాణం కు రూ.8 లక్షలు,సంజీవనగర్‌లో వేగోలపు మల్లయ్య ఇంటి వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణం,ఆర్ అండ్ బి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం,జీపీ డ్రైవ్ నిర్మాణం కు కలిపి రూ.9.43 లక్షలతో పనులు పూర్తి అయ్యాయి. రత్నాపూర్ లో 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం రూ.4.19 కోట్లతో పూర్తయింది. సెంటినరీకాలనీ నర్సరీ నుండి రాంనగర్ మీదుగా రత్నాపూర్ వరకు సుమారు రూ.92 లక్షలతో సింగరేణి,రేమిడేషన్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయింది. ఉప ఆరోగ్య కేంద్రం కు 15 వ ఫైనాన్స్ కింద రూ.20 లక్షలు మంజూరు కాగా శంకుస్థాపన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కొవ్వూరి సురేష్,ఉడుత శంకర్,బొంగురాల రవి,బిఆర్ఎస్ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్,సెక్రెటరీ పెండ్లి రమ్య, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో చేరికలు



మంథని,అక్టోబర్ 09,మనం న్యూస్ : మంథని మండలంలోని నాగెపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది మహిళలు బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బిజేపిపార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మహిళా శక్తిని ప్రపంచానికి తెలిసేలా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళలకు సముచిత స్థానం కల్పించారని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంథనిలో అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందే విధంగా బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని కృషి చేస్తుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మంథని ప్రజలు మార్పు కోరుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. డ్వాక్రా గ్రూపులు,గ్యాస్ సబ్సిడీ,ఉచిత రేషన్ వంటి కేంద్ర పథకాల వల్ల ఆర్థికంగా మహిళలకు ప్రధాని మోదీ భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు,అన్ని మండలాల మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల పత్రాల అందజేత



రామగిరి,అక్టోబర్ 09,మనం న్యూస్ : అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో విధులు నిర్వహిస్తు వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వ్యాలి డేషన్ అయిన,వివిధ కారణాల వలన మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు ఒక్కరి(1)కి కారుణ్య నియామకాల ఉత్తర్వులను సోమవారము జీఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఏపీఏ,జీఎం కే.వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని,చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని,పని ప్రదేశంలో ఎల్లప్పుడు రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,అందరూ కూడా మంచిగా చదువుకున్న వారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని,కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి మీరు,మీ కుటటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైపిఎంలు కే.మారుతి,వి.సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్‌గా పాలరామారావు నియామకం



సుల్తానాబాద్; అక్టోబర్ 09,మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పాల రామారావును పెద్దపల్లి జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్‌గా నియామకం చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ రఘునందన్‌రావు నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం ఆయిన పాల రామారావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి రుణపడి ఉంటాను అన్నారు. రైతు సమస్యల పరిష్కారినికి కృషి చేస్తానని పాలరామారావు పేర్కొన్నారు. కాగా పాల రామారావు నియామకం పట్ల మండలంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు

### మార్కెట్ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి

మంథని,అక్టోబర్ 09,మనం న్యూస్ : మంథని వ్యవసాయ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఒక కోటి 70 లక్షలు రూ.నిధులు మంజూరు అయినాయని మార్కెట్ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి పేర్కొన్నారు. మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని మార్కెట్ యార్డ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి,ఆర్థిక శాక మంత్రి హరీష్ రావుకు జడ్పి చైర్మన్ మధుకర్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేయగా 16 గదుల నిర్మాణానికి ఒక కోటి 70 లక్షల రూ.నిధులు మంజూరు అయినాయనీ ఆయన తెలిపారు. నిధులు మంజూరు చేసిన వ్యవసాయశాఖ,ఆర్థికశాఖ మంత్రులకు జడ్పీ చైర్మన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్,డైరెక్టర్స్ వేల్పుల గట్టయ్య,గొబ్బురి వంశీ,ఉడుత లింగయ్య, లంబు ప్రభాకర్‌రెడ్డి,బాబా రాజేశ్వరరావు,రాజయ్య, సమ్మయ్య,నాయక్,బాపు,లింగమూర్తిలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ముందుకెళ్తున్న సుల్తానాబాద్ పిఎసిఎస్



సుల్తానాబాద్,అక్టోబర్ 09,మనం న్యూస్ : రైతుల సహకారంతో సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధి పథంలో ముందుకు వెళుత్నునదని చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో 70 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల 2 గోదాములను,షటర్ రూం లను చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1958 లో స్థాపించబడి కేవలం 100 సభ్యులతో రైతుల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ,సంఘ అభివృద్ధికి ఆదడాయ వనరులను సమకూర్చుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చెగువేరా వర్ధంతి



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 9 (మనం న్యూస్): చెగువేరా 56వ వర్ధంతి కార్యక్రమాన్ని ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యం లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ చెగువేరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేగువేరా పేరు వింటేనే నరనరాల్లో చైతన్యం ప్రవహిస్తుందన్నారు. ఆయన చూపిన తెగువ, పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులు, యువత, విద్యా, ఉపాధి, ఆర్థిక, సామజిక అసమానతలపై పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, నాగ, అబ్బు, సాయి , సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి బావిలో పడ్డ వ్యాన్

### ఇద్దరికి గాయాలు



చిగురుమామిడి, అక్టోబర్ 9 (మనం న్యూస్): కోడిగుడ్లను తరలిస్తోన్న వాహనం మండలంలోని సుందరగిరి నవాబుపేట గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పడింది. కరీంనగర్ నుండి నవాబుపేట మదీనా పౌల్ట్రీ ఫామ్ నుంచి కోడిగుడ్లు తీసుకువెళ్లేందుకు వస్తోన్న ఐచర్ వ్యాన్‌ను డ్రైవర్ ఎండి గౌస్ ఖాన్ అతివేగంగా నడపటం వల్ల వ్యవసాయ బావిలో పడినట్లు ఎస్సై బి.రాజేష్ తెలిపారు. ఈ ఘటనలో వ్యాన్ లో ఉన్న ఇద్దరికీ గాయాలు కాగా మరో ఐదుగురు సురక్షితంగా బయటపడ్డట్లు, ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## యోగా ఛాంపియన్‌షిప్ పోటీల్లో

### ఎస్వీజెసి విద్యార్థినుల ప్రతిభ




కరీంనగర్, అక్టోబర్ 9 (మనం న్యూస్): ఇటీవల కరీంనగర్ రీజనల్ క్రీడా పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసనా చాంపియన్షిప్ పోటీల్లోశ్రీ వెంకటేశ్వర బాలికల జూనియర్ కళాశాలకు చెందిన క్రీడాకారిణులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ కళాశాలకు చెందిన కంచి చందన ట్రెడిషనల్ యోగ లో 16-18 సంవత్సరాల కేటగిరి ఈవెంట్ లో పాల్గొని రెండో స్థానం సాధించింది. ఇదే కళాశాలకు చెందిన ఈర్ల రమ మూడవ స్థానం, మీరా మైత్రి నాలుగవ స్థానం, దాసరి అక్షయ ఐదవ స్థానం సంపాదించి ప్రతిభ కనబరిచారు. 18-21 సంవత్సరాల కేటగిరి ట్రెడిషనల్ యోగాలో వాద్‌గురి సోనాలి ఐదవ స్థానం కైవసం చేసుకొని అక్టోబర్ 18వ తేదీన కరీంనగర్ రీజినల్ క్రీడ పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు ఎంపికయ్యారు. వీరిని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల చైర్మన్ ఊట్కూరి మహిపాల్, శ్రీ వెంకటేశ్వర బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రామ్ రెడ్డి , బాలుర కళాశాల ప్రిన్సిపాల్ వెంకట వరప్రసాద్, జాన్సన్ గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపాల్ సింహాచలం హరికృష్ణ , కోర హై స్కూల్ ప్రిన్సిపాల్ వంగల సంతోష్ రెడ్డి , యోగా టీచర్ కేసరి అలేఖ్య అభినందించారు.

# మంచిర్యాలలో ఫరియా అబ్దుల్లా హంగామా

### ఎస్వీఎస్ షాపింగ్ మాల్ ప్రారంభించిన జాతిరత్నాలు ఫేమ్

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 9 (మన న్యూస్): జాతిరత్నాలు సినిమా హీరోయిన్ ఫరియా అబ్దుల్లా సోమవారం మంచిర్యాల పట్టణంలో సందడి చేసింది. స్థానిక మార్కెట్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీఎస్ వస్త్రాలయాన్ని ఆమె ప్రారంభించింది. ఈ సందర్భంగా పట్టణంతో పాటు చుట్టుపక్కల నుంచి అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కేరింతల మధ్య ఆమెకు స్వాగతం పలికారు. వస్త్రాలయాన్ని ప్రారంభించిన అనంతరం





ఫరియా అందమైన కంచిపట్టు వస్త్రాలను ప్రదర్శించి కస్టమర్లని ఆకర్షించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎస్ వి ఎస్ వస్త్రాలయం నమ్మకానికి నాణ్యతకి మారుపేరని, అతి తక్కువ ధరలో నాణ్యమైన వస్త్రాలు కస్టమర్లకు అందించేందుకు షాపింగ్ మాల్ యజమాన్యం ముందుకు వచ్చిందని తెలిపారు. అనంతరం కిడ్స్ వేర్, మెన్స్ వేర్ ఫాన్సీ పట్టు వివిధ రకాల తో కూడిన అంతస్తులను ఆమె సందర్శించారు. అనంతరం ఆమెను చూడడానికి వచ్చిన అభిమానులకు అభివాదం చేసి అందరిని అలరించారు.

# ఎస్సీ ఉపకులాల సమస్యలు పరిష్కరించాలి




హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 9 (మనం న్యూస్): ఎస్సీ ఉపకులాలైన 57 కులాలకు సంబంధించిన వివిధ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సిరిపాటి వేణు అన్నారు. సోమవారం హుజరాబాద్ లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ ఉపకులాలకు 500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలున్న కుటుంబాలకు నియోజకవర్గంలో 500 గృహలక్ష్మి పథకం కింద కూడా చేర్చాలన్నారు. ఎస్సీ ఉప కులాల ఇంట్లో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలకు ఇబ్బందిగా ఉందని వెంటనే దానికి సంబంధించి స్మశాన వాటికలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. మండలానికి ఒక కమ్యూనిటీ హాల్ కూడా తమ కులాలకు కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున తమ కులాలకు ఒక భవనాన్ని కూడా కేటాయించాలని ఆయన అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొదటి విడతలో భాగంగా ఐదువేల కుటుంబాలకు దళిత బందు ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా తమ 57 ఉపకులాలకు 40 శాతం రిజర్వేషన్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో పోరాటానికి కార్యాచరణ కూడా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో 57 ఉపకుల హక్కుల పోరాట సమితి నాయకులు గడ్డం సమ్మయ్య, తూర్పాటి లింగయ్య, గోదారి కొమురయ్య, చింతల సతీష్, గోడకుర్తి రాజేశం, పుట్టాల మల్లేష్, రేవెల్లి వెంకట్, తూర్పాటి రాజు, చర్ల కుమార్, సుధాకర్, సాంబయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.



## అరుంధతి కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన రసమయి

తిమ్మాపూర్, అక్టోబర్ 9 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో సుమారు కోటి 50 లక్షల నిధులతో నిర్మించిన అరుంధతి కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్య క్షులు బోయిని కొమురయ్య, సర్పంచులు జక్కని శ్రీవాణి రవీందర్, మీసాల అంజయ్య, నాయకులు నాయిని వెంకట్ రెడ్డి, ఎలుక ఆంజనేయులు, మేంగాని రమేష్ లతో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తరగతి గది నిర్మాణానికి రూ.8 లక్షల విరాళం




కరీంనగర్, అక్టోబర్ 9 (మనం న్యూస్): కరీంనగర్ హౌజింగ్ బోర్డు కాలనీలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నూతన భవన నిర్మాణం కోసం తుమ్మనాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండపల్లి వెంగళరావు జ్ఞాపకార్థం అతని బాబాయి శాంతారావు అనసూయలు ఎనిమిది లక్షల రూపాయల విరాళాన్ని సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విద్యాపీఠం కార్యవర్గ సభ్యులు ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కోశాధికారి శ్రీరాం మొండయ్య, పూర్వాచార్యులు హన్మంతరావు, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి, విద్యాసమితి సభ్యులు గాజుల రవీందర్, రాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

## అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 9 (మనం న్యూస్)ః ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్నట్లు అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి సురేష్‌తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా భీమిని మండలం మల్లిడి గ్రామానికి చెందిన మలిశెట్టి రామయ్య తన తండ్రి పేరిట ఉన్న భూమిని తన పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రిలో ఓ.టి. అసిస్టెంట్ పని చేయుచున్న గొగర్ల సతీష్ కుమార్ తనకు పి.ఎం. సమస్య పరిష్కరించి పి.ఎఫ్. నగదు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జి.డి.నగర్కు చెందిన సూర సమ్మయ్య తాను మందమర్రి మండలం క్యాతనపల్లి శివారులో రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా భూమి కొనుగోలు చేశానని, ఇట్టి భూమి తన పేరిట ముటేషన్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కొండ సతీష్ తన దరఖాస్తులో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణంలో గ్రామపంచాయతీ కార్యాలయ భూమి కబ్జా గురవుతుందని, అధికారులతో సర్వే చేయించి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా రామగుండం నియోజకవర్గం

## ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, అక్టోబర్ 9 (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గం పర్యాటక కేంద్రంగా మారుతోందని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్  అన్నారు. సోమవారం గోదావరి నది వద్ద తెలంగాణ టూరిజం బోటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ నాడు చుక్క నీరు లేక ఎండిపోయిన గోదావరి చూశామని, కెసిఆర్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో గోదావరి నిండుకుండలా మారిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రైతులకు సాగునీరు, పరిశ్రమలకు నీరు, తాగు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతమంతా పర్యాటక కేంద్రంగా మారబోతుందని, రామగుండం నియోజకవర్గం లోని ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ దాతు శ్రీనివాస్, నాయకులు కౌశిక హరి, తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

## మంచిర్యాల బిజెపి అభ్యర్థి రఘునాథ్



నస్పూర్, అక్టోబర్ 9 (మనం న్యూస్)ః మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనను గెలిపించి, ఒక్క అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి జిల్లా అధ్యక్షులు, మంచిర్యాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. సోమవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ ఎల్లంపల్లి, గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పాపం కాంగ్రెస్ పార్టీదేనన్నారు. మాజీ ఎమ్మెల్సీ పేద ప్రజలకు భూమి లేకుండానే పట్టాలు ఇచ్చి మోసం చేసారన్నారు. ప్రజల సమస్యలు తెలియాలంటే ప్రజల్లో ఉండాలని కానీ వారానికి ఒక్కసారి వచ్చి సెటిల్మెంట్ చేసి పోయేవారు ప్రజలకు అవసరం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గాలి వాటున హామీలను ఇవ్వడం తదనంతరం వాటిని విస్మరించడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. పదివేల క్వార్టర్లు, కొత్త గనులు, సొంతింటి పథకం లాంటివి అలానే ఉన్నాయని తెలిపారు. బిజెపికి అవకాశం ఇస్తే ఇంజనీరింగ్ కళాశాల, గనికార్మికులకు ఇన్‌కమ్ టాక్స్ ప్రభుత్వం చెలించేలా, భూకబ్జాలు, అవినీతి లేని నస్పూర్ మున్సిపాలిటీ ని తయారు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ బిజెపి పట్టణ అధ్యక్షులు ఆగలడ్యూటీ రాజు,  ఎస్సీ మోర్చా అధ్యక్షులు సిరికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ట్రస్ట్ భవనానికి భూమి పూజ

గోదావరిఖని, అక్టోబర్ 9 (మనం న్యూస్): గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ ట్రస్ట్ భవనానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి ఆర్జీ వన్ జిఎం చింత శ్రీనివాస్, ఎజిఎం లక్ష్మీనారాయణ హాజరై భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవ తీసుకొని గోదావరిఖని పట్టణంలో అంబేద్కర్ ట్రస్ట్ భవన నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు మంజూరు చేసినారని తెలిపారు. అంబేద్కర్ భవన నిర్మాణం కోసం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుండి పూర్తిస్థాయిలో సహకరిస్తామని మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ హామీ ఇచ్చారు. అంబేద్కర్ ట్రస్ట్ భవన ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ కేటాయించిన భూమిలో అంబేద్కర్ భవన నిర్మాణానికి సింగరేణి సంస్థపరంగా పూర్తిస్థాయిలో సహకరిస్తానని జిఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో  నాతరి రాయమల్లు,మైస రాజేష్, బొంకూరి మధు,దాసరి రాయలింగు,గాదం విజయ నందు,బాల రాజ్ కుమార్,కలవల శిరీష సంజీవ్, దుబాసి లలిత మల్లేష్ వడ్డేపల్లి శంకర్,మంతెన సంపత్,కొంకటి లక్ష్మణ్, శనిగరం రామస్వామి, మంతెన లింగయ్య, పోగుల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాంపల్లి కొమురయ్య మృతి



చిగురుమామిడి, అక్టోబర్ 9 (మనం న్యూస్)ః చిరుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాంపల్లి కొమురయ్య కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం వేకువ జామున గుండెపోటుతో మృతి చెందారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా సుందరగిరి గ్రామంలో చురుకైన పాత్ర పోషించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయన మృతితో సుందరగిరి గ్రామంలో విషాదఛాయలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో సుందరగిరిలోని ప్రజలు ఆయన మంచితనం గూర్చి మాట్లాడుకుంటున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికై భక్తులకు అనేక సేవలు అందించారు. అటు పిమట శాలివాహన సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికై శాలివాహనుల సాధకబాధకులను గూర్చి ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. ఆయన మృదు స్వభావి గల వ్యక్తి అని కుటుంబ సమస్యల తగాదాలను ఇరువర్గాలను కూర్చోబెట్టి చిటికలో పరిష్కారం చేసి కుటుంబాలను బాగుపరిచేవారని ప్రజలు గుర్తు చేశారు.

# జంబి హనుమాన్ ఆలయం వద్ద బిజెపి పూజలు



ఆర్మూర్, అక్టోబర్ 9 (మనం న్యూస్)ః భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు 'మేరీ మిట్టి మేరీ దేశ్' అనే కార్యక్రమంలో నియోజకవర్గంలోని గ్రామాల్లో సేకరించిన మట్టిని అమృత కలశాల్లో తీసుకొని సోమవారం స్థానిక జంబి హనుమాన్ ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్ శాఖల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యతకు అమరుల స్మృతి వనం కోసం ఈ మట్టిని వాడుతారని, దేశంలో ఉన్న ప్రజలు భద్రత విషయంలో ఒకే తాటి పై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు ధ్యగ ఉదయ్, కౌన్సిలర్ సాయి, ఆర్మూర్ మండల బిజెపి అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, గిరీష్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జూపాకలో బతుకమ్మ చీరల పంపిణీ



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 9 (మనం న్యూస్)ః హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో సర్పంచ్ గుగ్గిళ్ల అంకూస్, ఎంపిటిసి సభ్యులు కంకణాల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎంపిటిసి సభ్యులు కేతిరి రాజిరెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే బతుకమ్మ చీరలు కెసిఆర్ పంపిణీ చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ చీరలను సద్వినియోగం చేసుకోవాలని ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ తదితర పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు తోట, తాళ్లపెల్లి వెంకటేష్, తాళ్లపెల్లి రాజమౌళి, పంజాల క్రాంతి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆదాయం పెరిగితేనే దేశాభివృద్ధి

**: కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్ రావు**

**- కరీంనగర్‌లో వైభవంగా ప్రారంభమైన కిసాన్ గ్రామీణ మేళా**



కరీంనగర్, అక్టోబర్ 9 (మనం న్యూస్)ః రైతుల ఆదాయం పెరిగితేనే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్, బిజెపి జాతీయ నాయకులు పొల్సాని సుగుణాకర్‌రావు అన్నారు. వేలాది మంది రైతుల సమక్షంలో సోమవారం కరీంనగర్‌లో కిసాన్ గ్రామీణ మేళా వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు, ప్రధానమంత్రి ఎంఎస్‌పి కమిటీ సభ్యులు, రైతు నాయకులు పాషా పటేల్, బినోద్ ఆనంద్, కరీంనగర్ డెయిరీ ఛైర్మన్ రాజేశ్వర్‌రావులు ప్రారంభించారు. అనంతరం మేళాలో ఏర్పాటుచేసిన 100కు పైగా స్టాళ్లను సందర్శించారు. మేళాలో అధునాతన యంత్రాలు, వినూతన ఆవిష్కరణలు , వివిధ కంపెనీల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు రైతులకు కొత్త విషయాలను తెలిపేందుకు వ్యవసాయ ప్రదర్శనలు నిర్వహించే వారిని విస్మరించాయన్నారు. కిసాన్ జాగరణ్ పేరిట గత సంవత్సరం నుండి కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నానని ఈ మేళాలో అనేక కొత్త విషయాల పైన రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. యంత్రాలు, వస్తువులు తక్కువ ధరలకు అమ్మకాలు చేస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. సమాజంలోని ఇతర వర్గాల ప్రజలతో పోలిస్తే రైతు ఆర్థిక సామాజిక స్థితి బాగాలేదని రైతు ఆర్థికంగా బాగుపడందే సమగ్ర దేశాభివృద్ధి జరగదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎంఎస్‌పి కమిటీ సభ్యులు, రైతు నాయకులు పాషా పటేల్ మాట్లాడుతూ మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా పర్యావరణ సమతుల్యం దెబ్బతిందన్నారు. లిబియా దేశంలో ఒకేరోజు 50 సంవత్సరాలలో కురిసేంత వర్షం ఒకే సారి కురవడం వల్ల బాగా దెబ్బతిందని అలాగే మన దేశంలో కూడా కొన్ని రోజులు అతివృష్టి మరికొన్ని రోజులు అనావృష్టి కారణంగా పంటలపై ప్రభావం పడుతుందని తెలిపారు. రాబోయే 50 సంవత్సరాల తదుపరి ఉష్ణోగ్రత పెరగడం మూలంగా పంటలు పండే అవకాశం లేదని దీనివల్ల మానవ మనుగడకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణకై విస్తృతంగా చెట్లు నాటడమే దీనికి పరిష్కారమని సూచించారు. ప్రధానమంత్రి మరో ఎంఎస్‌పి సభ్యులు బినోద్ ఆనంద్ మాట్లాడుతూ రైతులు ఉచితాల గురించి ఆలోచించకుండా వాళ్లే ఇతరులకు సహాయం చేసే స్థితికి ఎదగాలని అప్పుడే దేశ ఆర్థికంగా ముందుకు పోతుందని తెలిపారు. ఈ మేళా నిర్వహణ వల్ల కరీంనగర్ జిల్లా రైతులకు ఎంతో లాభం జరుగుతుందని ప్రభుత్వాలు చేసే కార్యక్రమాలని సుగుణాకర్ రావు చేయడం ఆనందదాయకమని తెలిపారు. కెవికె శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు కేవలం పంట పండించడం వరకే పరిమితం కాకుండా కూరగాయలు, పండ్లు, పాడి తదుపరి వ్యవసాయ అనుబంధ రంగాలలో కూడా పనిచేయాలని సూచించారు. లక్ష్మి నారాయణ అనే శాస్త్రవేత్త మాట్లాడుతూ పత్తి పంటపై గులాబీ రంగు పురుగు నివారణకు రైతులు చేయవలసిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు కూలీలు సత్యనారాయణ రెడ్డి, ఎఫ్ పి ఓ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు ఓదేలు, శంకర్, మల్లేష్ యాదవ్, మహేందర్ రెడ్డి, మారుతి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్‌లో గ్రంధాలయం ఏర్పాటు చేయాలి

**కల్లెక్టర్‌కు నిరుద్యోగ యువత వినతి**



మంచిర్యాల, అక్టోబర్ 9 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా లో కొత్తగా ఏర్పడిన నస్పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీరాంపూర్ లో గ్రంధాలయం ఏర్పాటు చేయాలని నిరుద్యోగ యువకులు శ్రీపల్లి రాజు, కట్ల శ్రీవాస్, రఘుకుమార్, అలేఖ్య, శ్రీలత కనకరాజు, క్రాంతికుమార్ తదితరులు అదనపు కల్లెక్టర్ మోతీలాల్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంధాలయం ఏర్పాటు కోసం గత రెండు ఏళ్లుగా వినతి పత్రాలు ఇస్తూ తిరుగుతున్నామన్నారు. నెల క్రితం గ్రంధాలయం ఏర్పాటు ప్రక్రియ మొదలు పెట్టినట్లు చెప్పారని కానీ అది ముందుకు వెళ్ళడం లేదని అన్నారు. దీన్ని వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఏర్పాటు అల్లస్యం అయితే సింగరేణి యాజమాన్యం తో మాట్లాడి కంపెనీ కి చెందిన రెండు క్వార్టర్ లలో తాత్కాలికంగా ఏర్పాటు చేసి ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న మా లాంటి వారిని ఆదుకోవాలని కోరారు. గ్రంధాలయం ఏర్పాటు ఆలస్యం అయిన కొద్ది సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రిపేర్ కాలేని నిరుద్యోగులకు నష్టం వాటిల్లె అవకాశం ఉందన్నారు. ఎట్టి పరిస్తితుల్లో త్వరగా గ్రంధాలయం ఏర్పాటు చేయాలని కోరారు.

## మంథని మున్సిపాలిటీకి రూ.10 కోట్లు నిధులు మంజూరు


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Municipal Administration & Urban Development Department-Sanction for an amount of Rs. 10.00 crore to Manthani Municipality from TUFIDC for taking up developmental works- Permission Accorded-Orders-Issued.
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (UBS) DEPARTMENT
G.O.Rt.No.825
Dated: 08.10.2023
Read the following:
1. G.O.Ms. No. 51, MA&UD (UBS) Dept., Dated 13.3.2018
2. From O.S.D. to M (MA&UD) Note No.98/OSD to M(MA&UD-IT&C)/2023, Dated: 07.10.2023.
ORDER:
In the circumstances reported in the reference 2nd read above and after careful examination, Government hereby accords permission to TUFIDC to sanction loan of Rs. 10.00 crore to Manthani Municipality for taking up developmental works, as per terms and conditions fixed by TUFIDC with the necessary approvals and duly following all laid down procedure.
2. The Collector, Peddapally District shall submit actual proposals to TUFIDC and payments shall be released against the bills produced.
3. The Vice Chairman & Managing Director, TUFIDC, Hyderabad shall take necessary action accordingly in the matter.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
ARVIND KUMAR
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT
To
The Vice Chairman & Managing Director, TUFIDC, Hyderabad
Copy to:
The Collector & District Magistrate, Peddapally District
The Engineer-in-Chief (PH), Hyderabad
The Commissioner, Manthani Municipality
The OSD to Hon'ble M(MA&UD)
The OSD to Spl. C.S. to Government

మంథని,అక్టోబర్ 09,మనం న్యూస్ ః మంథని మున్సిపాలిటీలోని వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.10 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జీవో నంబర్ 825 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంథని బిఆర్ఎస్ అభ్యర్థి జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అభ్యర్తన మేరకు మున్సి పల్ శాఖ మంత్రి కేటీఆర్ నిధుల మంజూరుకు టియుఎఫ్ ఐడిసి (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్)ని ఆదేశించగా సోమవారం నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ అయింది. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మున్సిపల్ మంత్రి కేటీఆర్ కు మంథని బిఆర్ఎస్ ఇంచార్జ్,జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ,వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్,పాలకవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కేబుల్ బ్రిడ్జి పై షోల వల్ల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి

**- వాహనాల రద్దీ.. వన్ వే వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు**

**: సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి**



కరీంనగర్, అక్టోబర్ 9 (మనం న్యూస్)ః నగర శివారులోని కేబుల్ బ్రిడ్జి వద్ద నిర్వహిస్తోన్న ప్రదర్శనల వల్ల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, ఆ ప్రాంతంలో వాహనాల రద్దీ, వన్ వేల వల్ల ప్రమాదాల బారినపడుతున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బైపాస్ రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జ్యోతి, సౌజన్య కుటుంబ సభ్యులను సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నరేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీకెండ్ మస్తీ పేరు మీద కేబుల్ బ్రిడ్జి మీద చేస్తున్న కార్యక్రమాల వల్ల వాహనాల రద్దీ పెరిగిందని, రోడ్లు వన్ వే చేయడం వల్ల తిరిగి వెళ్లాల్సి వస్తుందని అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జ్యోతి, సౌజన్య మరణానికి మంత్రి గంగుల కమలాకర్ బాధ్యత వహించాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అర్ధ రాత్రి వరకు కార్యక్రమాలు నిర్వహణను నిలిపివేయాలని ఆయన కోరారు.

# కుట్టుమిషన్లు ఇస్తామని... అసభ్యకర వ్యాఖ్యలు చేస్తారా...?

**రోడ్డుపై మైనార్టీ మహిళల నిరసన**

సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 9 (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తోన్న కుట్టుమిషన్లు, మైనార్టీ బంధు అందిస్తామని ప్రకటించిన అధికారులు, ప్రజాప్రతినిధులు తమ పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేసి గెంటి వేశారని పేర్కొంటూ తంగళ్లపల్లి మండల కేంద్రంలో మైనార్టీ మహిళలు సోమవారం ఆందోళనకు దిగారు. మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల ఎదుట రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఆర్థిక సహాయంతో పాటు కుట్టుమిషన్లు అందిస్తారన్న ఆశతో వెళ్లిన తమను బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అసభ్యకర వ్యాఖ్యలు చేసి గెంటి వేశారని ఆరోపించారు. కుట్టుమిషన్లు, మైనార్టీ బంధు పంపిణీ చేస్తామని చెప్పిన అధికారులతో పాటు, బిఆర్ఎస్ నాయకులు తమను మైనారిటీ గురుకుల పాఠశాలకు సోమవారం ఉదయం 10 గంటల వరకు రమ్మనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 500 మందికి పైగా ఉదయం 9



గంటల నుంచి వేచి చూడగా పార్టీ నాయకులు, అధికారులు వచ్చి ఎన్నికల కోడ్ అమల్లోకి ఉందని ఎలాంటి పథకాలు లేవని చెప్పడంతోపాటు అందరినీ బయటకు గెంటి వేసి తాళాలు వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము రోడ్డుపై శాంతి యుతంగా ధర్నా చేస్తున్న సమయంలో అక్కడకు చేరుకున్న కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తమ పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. వారు ఇస్తామంటేనే తాము ఉదయం నుంచి వేచి ఉన్నామని, వారు ఇవ్వని పక్షంలో తమను పిలవడమెందుకని, కనీసం మహిళలని కూడా చూడకుండా అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

# పిల్లల కోసం' వాలంటీర్ల నియామకానికి సహకరించండి

## ఎన్ఎస్ఎస్ పివో వెంకయ్య



మెట్ పల్లి టౌన్, అక్టోబర్ 9 (మనం న్యూస్) : ప్రాథమిక విద్యలో ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం 'పిల్లల కోసం కమ్యూనిటీ ఉద్యమం' అన్న పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకాన్ని విజయవంతం చేయటానికి అన్ని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వాలంటీర్ల నియామకానికి సహకరించాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి, అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కే.వెంకయ్య పిలుపునిచ్చారు. మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం మెట్ పల్లి మండల విద్యాధికారి వాసం భీమయ్య ఆధ్వర్యంలో స్థానిక పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రాథమిక విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్నాయని, కరోనా కారణంగా విద్యా ప్రమాణాలు బాగా దెబ్బతిన్నాయని, ఆ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి కళాశాల విద్యా కమిషనర్, పాఠశాల విద్య కార్యదర్శి వాకాటి కరుణ ఆదేశాల మేరకు ప్రభుత్వం 'పిల్లల కోసం కమ్యూనిటీ ఉద్యమం' అన్న పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాన్ని విజయవంతం చేయటానికి తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న చురుకైన విద్యార్థులను వాలంటీర్లుగా నియమించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ ను, రైటింగ్ స్కిల్స్ ను పెంపొందించడానికి ఈ వాలంటీర్లు కృషి చేస్తారని అన్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలుపరచడానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు హైదరాబాద్ లో సీ సీ ఈ మరియు ప్రభుత్వ పాఠశాల విద్య కార్యదర్శి వాకాటి కరుణ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ శిక్షణ వల్ల అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వాలంటీర్లను నియమిస్తామని, అందుకోసం ప్రాథమిక విద్యా ప్రమాణాలు తక్కువగా ఉన్న అన్ని పాఠశాలాల్లో వాలంటీర్లను నియమించటానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకరించాలని ఆయన సూచించారు. భారత దేశ భవిష్యత్తు మొత్తం ప్రాథమిక విద్యపైననే ఆధారపడి ఉందని, ప్రాథమిక విద్యను పటిష్టం చేయడమే ఈ పథకం ఉద్దేశ్యమని, అందుకోసం వాలంటీర్లను నియమించటానికి సహకరించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు వెంకయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మెట్ పల్లి మండల విద్యాధికారి వాసం భూమయ్య మాట్లాడుతూ ప్రాథమిక విద్యా ప్రమాణాలు తక్కువగా ఉన్న పాఠశాలల్లో తప్పకుండా వాలంటీర్ల నియామకానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణంతో పాటు మండలంలోని 58 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంట వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ఏర్పాటు



తిమ్మాపూర్, అక్టోబర్ 9 (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల కోడ్ అమలులో భాగంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ ప్లాజా వద్ద సోమవారం ఎల్ఎండి పోలీసులు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా కరీంనగర్ రూరల్ కరుణాకర్‌రావు, తిమ్మాపూర్ సిఐ ఇంద్రసేనారెడ్డి చెక్ పోస్టును సందర్శించి, వాహనాల తనిఖీలు ప్రారంభించారు.

# పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహిస్తాం

## ఎస్సై రాజేష్



చిగురుమామిడి, అక్టోబర్ 9 (మనం న్యూస్): పోలీసులు ప్రజారక్షకులని, పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహిస్తామని చిగురుమామిడి నూతన ఎస్సై బి.రాజేష్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం పరిధి దాటి వ్యవహరించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను నెలకొల్పుతామన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని ప్రజలు అరికట్టాలని పోలీసులు వారికి నీడలా వెన్నంటి ఉంటారని పేర్కొన్నారు. పోలీసులకు పరస్పర సహకారం ఉండాలని దీనితో గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అరికట్టవచ్చని ఎస్ఐ చెప్పారు. గ్రామాలలో కుటుంబ తగాదాలతో ఉన్న వ్యక్తులను మభ్యపెట్టి పంచాయతీలు నిర్వహించరాదని హెచ్చరించారు. నేరుగా బాధితులు పైరవీలకు తావియకుండా స్వయంగా వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లో వచ్చినందున మండలంలోని బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న నిర్వాహకులు బెల్ట్ షాపులను మూసివేయాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో బెల్ట్ షాపులు నిర్వహించే వ్యక్తులపై చట్టపరమైన శిక్షలు విధిస్తామన్నారు. ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి రవాణా జరుగుతుందన్న సమాచారం తెలుసుకున్నట్లు ఎస్సై తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న మూటపై డేగ కన్నుతో పరిశీలిస్తామని తెలిపారు. గంజాయి మత్తు కు యువత దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వాడకంతో అనారోగ్యం ఏర్పడుతుందని దీనితో ప్రాణ నష్టం ఆర్థిక నష్టం జరుగుతుందని యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ రద్దు చేసి బిసి జన గణన చేపట్టాలి

### నియోజకవర్గ బిసి ఐక్య వేదిక



మంచిర్యాల, అక్టోబర్ 9 (మనం న్యూస్ ): ఈ డబ్లుఎస్ రిజర్వేషన్ రద్దు చేసి బిసి జనగణన చేపట్టాలని, రాబోయే జనాభా లెక్కల్లో భాగంగా దేశవ్యాప్తంగా బిసి జనగణనను వెంటనే చేపట్టాలని బిసి ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాలలోని బిసి ఐక్యవేదిక సంఘ భవనంలో సోమవారం బీహార్ బిసి జనగణన విజయోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర్య భారత చరిత్రలో తొలిసారిగా బీహార్ రాష్ట్రంలో బిసి జనగణన చేపట్టిన నితీష్ కుమార్ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. 2021 జనాభా లెక్కల్లో జనగణన చేపడతామని 2018లోనే పార్లమెంటు వేదికగా హామీనిచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం నేడు అగ్రవర్ణాల ఒత్తిల్లకు తలొగ్గి బీసీ వర్గాలకు అన్యాయం చేయడం తగదని వారన్నారు.

# గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభం



రామగిరి,అక్టోబర్ 09,మనం న్యూస్ : రామగిరి మండలంలోని కల్వచర్ల నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి ప్రారంభించారు. గతంలో ఉన్న గ్రామపంచాయతీ శిథిలావస్థకు చేరుకోగా ప్రభుత్వం 20 లక్షలు మంజూరు చేసింది. ఇట్టి నిధులతో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన,అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొట్టే సందీప్,ఉపసర్పంచ్ వేము కనకయ్య,వార్డ్ సభ్యులు బూరుగు సుమలత,కన్నాల స్రవంతి,ఒర్రె స్వరూప,బిరుదు భాగ్యలక్ష్మి,బూస బాపన్న,చావ గణేష్,పొట్టల లావణ్య, ఇరుగురాల కమల,కో ఆప్షన్ సభ్యుడు సురబి జగన్ మోహన్‌రావు,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జాపతి శేఖర్,మాజీ ఉపసర్పంచ్ ముచ్చుకుర్తి శ్రీనివాస్,కొట్టె స్వామి, ఒర్రె సది,బిరుదు లక్ష్మి నారాయణ,రాపెల్లి జానకి రామ్,దాసరి సంపత్,బోనాల రాజయ్య, పిల్లి సత్తయ్య, కారోబార్ దొడ్డిపేట కనకయ్య, మైదం శ్రావణ్ కుమార్,గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.